## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | సోమవారం 6 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మురారి చింతల గ్రామంలో గ్రామ సభ.

**సైబర్ క్రైమ్ , బాల్యవివాహాలు , చీటింగ్, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన లింగాల ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి**

**రన్ న్యూస్ పులివెందుల/కడప జిల్లా ప్రతినిధి** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రాత్రి వేళల్లో గ్రామాలను పోలీసు అధికారులు సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశించారు.అందులో భాగంగా ఆదివారం రాత్రి లింగాల మండలంలోని మురారి చింతల గ్రామంలో పులివెందుల డి.ఎస్పీ బి. మురళి పర్యవేక్షణలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల ఎస్.ఐ జగదీశ్వర్రెడ్డి మాట్లాడుతూ,పేకాట, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయిస్తే అటువంటి వారిపై పోలీసు శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు , చీటింగ్ , సోషల్ మీడియా పోస్టులు,పోక్స్ కేసుల వంటి వాటిపై గ్రామ సభ నిర్వహించారు. అదేవిధంగా నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాల నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ప్రజలు కూడా మీ గ్రామాలలో ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్నా, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లింగాల పి.ఎస్ ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి తెలియజేశారు. అందరూ



కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ గ్రామ సభలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చర్ల లో చిన్న ఇంద్రకీలాద్రిపై అంగరంగ వైభవంగా ఆలయ అలంకరణ



**చర్ల, ఏప్రిల్ 5 (రన్ న్యూస్):** చర్లలోని చిన్న ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రధమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వేపతోరణాలు, మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి భావాన్ని కలిగించేలా సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇలాగే మరింత వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. భక్తుల సహకారం, ఆశీర్వాదాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో జరిగే ప్రత్యేక పూజలు, ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ వారు పిలుపునిచ్చారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా వచ్చి పాల్గొనాలని కోరారు.

## ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోతుల సాయినాథ్...



**రన్ న్యూస్ మదనపల్లి/అన్నమయ్య జిల్లా ప్రతినిధి** మదనపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పెద్దలు ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డితో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోతుల సాయినాథ్, కొప్పాల రమేష్ బాబు, చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పూల శ్రీనివాసులు, పూజారి సురేంద్ర,పూల రెడ్డి సురేష్, భారత రెడ్డి, ఆవుల శంకర,మల్లెం అనిల్, తోట చంద్రమోహన్, ఏసు రాకేష్ పాల్గొన్నారు

## పాకాలలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవర మనోహర్**

**రన్ న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జిల్లా పాకాల మండలంలోని మంగినాయుని పల్లెలో జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. స్థానిక నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు గురునాథ్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల ఐక్యతను చాటిచెప్పింది.ఈ సందర్భంగా మామిడికాయల మండి నుంచి మంగినాయుని పల్లె వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దేవర మనోహర్ స్వయంగా ఈ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఆరు మండలాల జనసేన అధ్యక్షులు, భారీ సంఖ్యలో జనసైనికులు ఈ ర్యాలీలో పాలుపంచుకోవడంతో ఆ ప్రాంతమంతా పవన్ కళ్యాణ్ నామస్మరణతో మారు మోగిపోయింది. కార్యక్రమ ప్రారంభానికి ముందు నేతలు స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ విజయానికి ఆశీస్సులు కోరారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో దేవర మనోహర్ ప్రసంగిస్తూ పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజల్లో ఇంటికి తీసుకెళ్లాలని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడు కూడా పాల్గొని కూటమి



బలాన్ని చాటారు. చివరగా దేవర మనోహర్ సమక్షంలో జనసైనికులు, కూటమి నాయకులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రజల ఆశీస్సులతో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో మంగినాయుని పల్లెలో జరిగిన ఈ సందడి నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గురునాథ్, హరి, జశ్వంత్ ,కిషోర్, మురళి, వెంకట్, జనసేన నాయకులు రెడ్డి, రాజశేఖర్,శివ , నాగిరెడ్డి ,జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై పోలీసుల దాడులు.10 మంది అరెస్ట్,

**1.41 లక్షల నగదు స్వాధీనం**



**రన్ న్యూస్ కర్నూల్ జిల్లా ప్రతినిధి** కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంత్రాలయం సీఐ రామాంజనేయులు పర్యవేక్షణలో మాధవరశీ ఎస్సై విజయ్ తన పోలీసు సిబ్బందితో కలిసి సింగరాజనహళ్లి గ్రామ శివారులో జూదం నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని పోలీసులుపట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1.41 లక్షల నగదు, 52 ప్లేయింగ్ కార్డులు మరియు 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ం

# కేరళ ఎన్నికలపై యుద్ధ ప్రభావం

ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్‌డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.

**గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!**

సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా. యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసుల రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవుల సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10-12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్‌లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది. కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి




నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్ , యూడీఎఫ్? అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్‌కే పరిమితం కావడం యూడీఎఫ్?నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్‌డీఎఫ్, ఎన్‌డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

ఓటింగ్‌తో పాటు, గల్ఫ్ ఆర్థిక సంక్షోభం ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. గల్ఫ్‌లో పనిచేస్తున్న కేరళ వాసులు ఏటా 2.16 లక్షల కోట్ల రూపాయలను తమ స్వరాష్ట్రానికి పంపిస్తుంటారు. కానీ యుద్ధం కారణంగా ఈ ఏడాది అందులో 20 శాతం కోత పడనుందని అంచనా. కొంత మంది ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

**గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ప్రవాసులకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే**

రక్షణ కవచం అని అధికార ఎల్?డీఎఫ్? ప్రచారం చేస్తోంది. స్థానికంగా ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, గల్ఫ్ పై అతిగా ఆధారపడటం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విపక్ష యూడీఎఫ్? విమర్శిస్తోంది. గల్ఫ్?లో ఉన్న భారతీయులను రక్షించే సత్తా కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఎన్‌డీఏ ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ప్రవాసులు రాలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో కేరళ రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే "వాట్సాప్ ఓటు". గల్ఫ్‌లో ఉండే ఒక్కో వ్యక్తి తన కుటుంబంలో కనీసం 4 నుంచి 8 ఓట్లను ప్రభావితం చేయగలడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో పార్టీలు ఇప్పుడు విమాన టికెట్లకు బదులు డిజిటల్ ప్రచారంపై దృష్టి పెట్టాయి. దుబాయ్ నుంచి చేసే ఒక్క వీడియో కాల్, స్థానికంగా జరిగే పది సభల కంటే ఎక్కువ ప్రభావం చూపుతుందని పార్టీలు నమ్ముతున్నాయి. ఓటర్లు భౌతికంగా గల్ఫ్ లోనే ఆగిపోయినా వారి నిర్ణయాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ల ద్వారా కేరళ రాజకీయాలను శాసిస్తున్నాయి. "మిడిల్ ఈస్ట్" ఎఫెక్ట్‌ను దాటుకుని ఏప్రిల్ 9న ఏ పార్టీ విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు ా.×.=., జ.ూా.ూా.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.

"పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెడద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది." ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత ఆవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న

# రళలో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్? షా వ్యాఖ్యానించారు. 2014 లోక్?సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్?డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు. “ఈ ఎన్నికలు కేవలం ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని తొలగించి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసమే కాదు. ఇవి కేరళ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు. భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళే. ఇక్కడి యువత ఎంతో ప్రతిభావంతులు, తెలివైనవారు, కానీ వారికి సరైన ఉద్యోగాలు లేవు. ఫలితంగా వారు ఉద్యోగాల కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండా ఇక్కడే వారికి ఉద్యోగాలు లభించేలా ఒక గొప్ప కేరళను నిర్మించాలని మేము ఆశిస్తున్నాం. ప్రపంచం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోతోంది. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూడా అంతరించిపోతోంది. నేడు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో యావత్తు దేశం ముందుకు సాగుతోంది.



2014 లోక్‌సభ ఎన్నికల్లో, కేరళ నుంచి వచ్చిన ఓట్లలో 14 శాతం ఎన్?డీఏ కూటమికి దక్కాయి. కాబట్టి ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది.”

**ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారు!**

మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్‌ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. “ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ప్రధానమంత్రి మోదీ రూ. 600 కోట్లు పంపిస్తున్నారు, కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్‌లో” అని షా వ్యాఖ్యానించారు.

**‘భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే మేం రాజకీయాల్లో ఉన్నాం’**

మరోవైపు, తిరువనంతపురం బహిరంగ సభలోనూ అమిత్ షా మాట్లాడారు. ఈ సారి కేరళలో తమ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఎవరు కూడా ప్రజలకు మంచి చేయలేదని, వారంతా అవినీతికి పాల్పడ్డారని షా ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, శబరిమల ఆలయ బంగారు కేసులో నిందితులను జైలులో పెడతామని హామీ ఇచ్చారు. భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే తాము రాజకీయాల్లో ఉన్నామని షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 140 అసెంబ్లీ స్థానాలకు గానూ కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనుంది. కాగా, కేరళలో అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) చూస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో దాదాపు దశాబ్ద కాలంగా ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది.

## అక్రమ ఇసుక మట్టి దోపిడీఆపాలి పాడి పంట రైతుల ఆవేదన

జెసిబి సహాయంతో మట్టి తరలింపు

ఎదురు మాట్లాడితే బెదిరింపులు



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 05-04-2026** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగ లొ వాగులో ఉన్న అన్ని రేవుల నుంచి రాత్రివేళ జెసిబిలతో వాగులోని ఇసుక, మట్టిని భారీగా తవ్వుతూ అక్రమ దందా కొనసాగుతోంది. వాగు సహజ స్వరూపం పూర్తిగా దెబ్బతిని భూగర్భ జలాలు తగ్గిపోతుండగా వర్షాకాలంలో వరదల సమయంలో తీరం కూలిపోవడం వల్ల వ్యవసాయ భూములు ముంపుకు గురయ్యే ప్రమాదం పెరుగుతోంది. వాగు మట్టిని విచక్షణారహితంగా తొలగించడం వల్ల నేల బలహీనమై రైతుల పొలాలు నష్టపోతున్నాయి. బావులు, బోర్లు ఎండిపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి లక్షల్లో అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ ఎదురు మాట్లాడిన రైతులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. తెల్లవారుజామున ట్రాక్టర్ల రాకపోకలతో శబ్ద కాలుష్యం తీవ్రంగా పెరిగి ప్రజలకు నిద్ర లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి, రోడ్లు దెబ్బతింటూ దుమ్ము కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఈ ట్రాక్టర్ శబ్దాల కారణంగా పాడి పశువులు భయంతో సరిగా మేత తినక పాలిచ్చే బరులు కూడా పాలు ఇవ్వడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వాగులో ప్రమాదకర గుంతలు ఏర్పడి పశువులు పడి మరణించిన ఘటనలు ఎన్నో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు, గతంలో ఇదే వాగులో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినప్పటికీ తవ్వకాలు ఆగకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని పట్టించుకోకపోతే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుని వాగును, రైతుల జీవనోపాధిని రక్షించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు



**రామగుండం కమిషనరేట్ ఏప్రిల్ 5(రన్ న్యూస్)** లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధం. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టవిరుద్ధమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. పీసీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టబద్ధమైన నమోదు ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. పునరావృతం అయితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు లేదా అంతకుమించి జరిమానా విధిస్తారని వివరించారు. సంబంధిత వైద్యులు, సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతిపత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేస్తారని పేర్కొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరిన సంఘ సభ్యులు.



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ తూర్పు నియోజకవర్గం కొత్తవాడ చెందిన చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర జౌళి శాఖ అమాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. చేనేత పరిశ్రమకు సంబంధించిన బెడ్ షీట్లు కార్పెట్లు తదితర వస్తువులు టెండర్ ద్వారా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నదని, చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, కార్యదర్శి గోరంటల రాజు, చేనేత సొసైటీ ప్రతినిధులు, ఎలగం భద్రయ్య, మెరుగు చిన్న కొమురయ్య, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, దువ్వెల రాజేందర్, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు ల, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## బోడ్రాయి ఉత్సవాల్లో బీఎస్పీ నాయకుల సందడి ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 05-04-2026** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో గ్రామదేవత బోడ్రాయి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కరీంషా శంకర్, కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. సంప్రదాయాలు, ఆచారాలను పాటిస్తూ గ్రామ ప్రజలు ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకుడు కరీంషా శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి సాధించాలంటే ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి గ్రామ ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతతోనే గ్రామంలో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఐక్యతతో ఉంటేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని అభిప్రాయపడ్డారు. ఉత్సవాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని, ఈ సందర్భాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్



**హనుమకొండ: 6 ఏప్రిల్ 2026 రన్ న్యూస్** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో ముఖ్యమని, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురూ హనుమంతు, వాకర్ల, సైకిల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి, ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్

**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఆదివారం నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర న్యాయ& మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు . బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షకుడిగాఆయనఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు,జిల్లాకలెక్టర్



రాజకుమారి గణియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని నిర్వహించడం సంతోషకరమని, ఆయన చూపిన బాటలో సామాజిక సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూకృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిభా ఘనపరిచినవిద్యార్థినిలకు బహుమతులు అందజేశారు అలాగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేసి సంబరాలునిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని కల్సిన రెడ్డి సంఘాల రాష్ట్ర నాయకులు.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 5.** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి నాయకత్వం లో ఆయా రాష్ట్ర రెడ్డి సంఘాల



కమీషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘాల భవనానికి హైదరాబాద్ లో స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరగా సానుకూలంగా స్పందించి రెడ్డి సంఘాల ప్రతినిధులను ముఖ్య మంత్రిని కలిసేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఆయా రెడ్డి సంఘాల రాష్ట్ర ప్రతినిధులు అప్పమ్మగారి రాంరెడ్డి,ఏనుగు సంతోష్ రెడ్డి,బట్టెం

ప్రతినిధులు వరంగల్ వెస్ట్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కలసి వినతి పత్రం అంద చేశారు.రెడ్డి కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసి పాలక వర్గాన్ని ఏర్పాటు చేస్తూ ఓసి గారి మాధవ రెడ్డి, అర్జులకిషన్ రెడ్డి, గొట్టె ముక్కుల ప్రభాకర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి ,మట్ట రాజశేఖర్ రెడ్డి, జినుగు గోవర్ధన్ రెడ్డి ,వీరటి దేవేందర్ రెడ్డి ,సుమన్ రెడ్డి ,మాదుగుల పాపిరెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరిన సంఘ సభ్యులు.



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.**వరంగల్ తూర్పు నియోజకవర్గం కొత్తవాడ చెందిన చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర జౌళి శాఖ అమాత్యులు, తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. చేనేత పరిశ్రమకు సంబంధించిన బెడ్ షీట్లు కార్పెట్లు తదితర వస్తువులు టెండర్ ద్వారా కాకుండా నేరుగా సొసైటీల నుండి కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నదని, చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, కార్యదర్శి గోరంటల రాజు, చేనేత సొసైటీ ప్రతినిధులు, ఎలగం భద్రయ్య, మెరుగు చిన్న కొమురయ్య, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, దువ్వెల రాజేందర్, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు ల, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జెగ్జవన్ రామ్ జయంతి వేడుకలు.

**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** కొండా దంపతుల నాయకత్వంలో కొండా దంపతులు ఆదేశం మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ప్రతి డివిజన్లో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఐవరంగల్ తూర్పు నియోజకవర్గం లోని దేశాయిపేట లోని జంక్షన్ లో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినట్లు అన్నారు. వారు భారత దేశంలో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డ గొప్ప నేత అని అన్నారు వారి ఆశయాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ రోజు 13.డివిజన్ దేశాయిపేట్ లోని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు మంత్రివర్యులు,కొండా సురేఖ మాజీ ఎం.ఎల్.సి,కొండా మోరళీధర్ రావు,ఆదేశాల మేరకు తెలంగాణా దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలో,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మీసాల ప్రకాష్ ముఖ్య అతిధిగా విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మీసాల ప్రకాష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ



శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977-79). , అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, మబ్బు ప్రవీణ్, క్యాతం రవీందర్, బొట్ల ప్రసాద్ జన్ను పూర్ణ ప్రసన్న పొగాకుఎ రామకృష్ణ, పోగుల రాముడు, కొత్తూరి యాకేందర్, సిలువేరు నగేష్, దార సునీత, జన్ను రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ, ఏప్రిల్ 5, 2026 రన్ న్యూస్** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 202526 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా వరంగల్



అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఉప ప్రధానిగా ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా, రక్షణ, వ్యవసాయ తదితర శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించినట్లు గుర్తుచేశారు.దళితుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పార్టీ మారిన వారికే ప్రాధాన్యం... కష్టకాలంలో ఉన్న కార్యకర్తకు మొండి చేయి.

**పది ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మండల అధ్యక్షులా**

**పర్వతగిరి మండలంలో బిఆర్ యస్ పార్టీ**

**అంతర్గత..వర్గ విభేదాలు మాజీ జెడ్పిటిసి సస్పెండ్ ఐనతీరు..**

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో పర్వతగిరి మండలంలో బిఆర్ యస్ పార్టీ అంతర్గత..వర్గ విభేదాలు బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ మధ్యలో ముదిరి మాజీ మంత్రి అనుచరులను మాజీ మంత్రి తో దూరం చేయాలనీ నారధుని పాత్రలో మాజీ మంత్రి కి వల్ల అనుచరుల మీద లేని పోనీ ఆరోపణలు చెప్పి సదరు మాజీ జడ్పీటీసీ ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ మాజీమంత్రి చెప్పినట్టు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తో చెప్పి ఇద్దరు మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాలతో మాజీ జడ్పీటీసీ రాములు ను సస్పెండ్ చేస్తున్నట్లు తన అనుచరులు పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తో సంతకం లేకుండా పేపర్ తో పత్రిక ప్రకటనలో తెలిపారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు మాజీ జడ్పీటీసీ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు మెడిశెట్టి రాములు ను పార్టీ నుండి సస్పెండ్ చేసే మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావుకు లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మాజీ జెడ్పిటిసి మాటలు నమ్మి కార్యకర్తలను దూరం చేసుకుంటే పర్వతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ గల్లంతే అవుతుందని స్థానిక నాయకులు కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు..మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సిల విషయంలో బిఆర్ యస్ పార్టీలో విభేదాలు భగ్గు మన్నాయి.సినియర్, జూనియర్ ఎర్రబెల్లి బ్యాచ్,ఆరూరి బ్యాచ్,లుగా ఏర్పడి తమ ఫోటో లు ఫ్లెక్సీలలో లేవని బాహాటంగానే చర్చించుకుంటున్నారు.మొదటి నుండి పార్టీలో ఉన్న వారి ఫోటోలు కాకుండా ఇటీవల పార్టీలు మారిన వారు రేపు రాబోయే మండల అధ్యక్షుల రేసులో ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే శనివారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా మండలంలో కేంద్రంలో జోరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అయితే సరైన ప్రోటోకాల్ పాటించకుండా సీనియర్లకు ప్రాధాన్యత ఫ్లెక్సీలలో సీనియర్లు మా ఫోటోలు కూడా ఇవ్వచ్చు కదా అని మండల కేంద్రంలో గ్రూప్ రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏ ఎండకు ఆ "గొడుగు" పట్టినట్లు ఆరూరి పార్టీలోకి రావడం ఆరురితో వచ్చిన బ్యాచ్ ఫ్లెక్సీలు ఏర్పాటు



చేయడం కష్టకాలంలో ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లో బిఆర్ యస్ జెండాలు మోసిన నాయకులు కార్యకర్తలు వారి బాధను బాహాటంగానే వెళ్లబుచ్చుతున్నారు ఎవరు ఎక్కువ ఫ్లెక్సీలు కడితే వారికి మండల అధ్యక్ష పదవి దక్కుతుందని చర్చ నడుస్తుందని పది ఫ్లెక్సీలు కడితే మండల అధ్యక్షుని పదవి కట్టబెడతారా. మొదటి నుండి పార్టీలో ఉన్న వారి పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు బిఆర్ యస్ సినియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు ఈ ఫ్లెక్సీలో రగడ మండల అధ్యక్షుడి ఎన్నికలో ఎంతవరకు ప్రభావం చూపుతుందో వెచి చూడాలి

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వినాశనకర విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు

**మే 12 13 14 తేదీలలో జరిగే రైతు జాతీయ**

**మహాసభలను జయప్రదం చేయాలి**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

**వరంగల్ జిల్లా రన్ న్యూస్**దకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వినాశనకర విధానాలతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఉపాధి నిర్వీర్యం అవుతున్నదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అలాంటి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. అలాగే మే 12 13 14 తేదీల్లో వరంగల్ నగరంలో జరిగే రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈరోజు అఖిలభారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్), జమ్మూరి కిసాన్ సభ(జే కే ఎస్)ల విలీన ఐక్యత రైతు జాతీయ మహాసభ జయప్రదానికై ఏర్పాటుచేసిన సన్నాక సమావేశం ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన రంగసాయిపేటలోని వందన కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యుద్ధం పేరుతో మారణ హోమానికి ప్రయత్నిస్తున్న అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలుకుతూ ప్రపంచ అశాంతికి పరోక్షంగా కారణం అవుతున్నాడని ఈక్రమంలో ప్రజలు నిత్యవసర ధరలు పెరిగి అనేక అవస్థలు పడుతున్నారని కనీస అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారిందని




ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల బడ్జెట్లు ప్రవేశపెడుతూ ఆచరణలో పేద మధ్యతరగతి ప్రజల మౌలిక వసతులు ఉపాధి కల్పనలో ఏమాత్రం ప్రయోజనం లేకుండా చేస్తున్నారని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అవినీతి అక్రమాలతో పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి విబిజి రాంజీ పథకంగా మార్చారని రైతుల పంటల మద్దతు ధర అందని ద్రాక్షగా మారిందని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలను తీసుకొని పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ మే 12 13 14 తేదీల్లో రైతు జాతీయ మహాసభలు వరంగల్ నగరంలో నిర్వహించాలని ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి రైతు ఉద్యమ ప్రతినిధులు హాజరవుతారని వారికి అన్ని విధాల ఏర్పాట్లు చేసేందుకు భవిష్యత్తు రైతాంగ ఉద్యమాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## జిల్లా ఎస్.పి షెల్కే నచకేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో చిన్నచౌకు పరిధిలోని వై.ఎస్.ఆర్ కాలనీలో కడప డి.ఎస్.పీ ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

**తనిఖీల్లో సరైన రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనంలి**

**రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్.**



**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు ఝామున కడప డి.ఎస్.పీ ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చిన్నచౌకు పి.ఎస్ పరిధిలోని వై.ఎస్.ఆర్ కాలనీలో చిన్నచౌకు సి.ఐ ఓబులేసు ఆధ్వర్యంలో కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు, ఎస్.ఐ రామకృష్ణ, సిబ్బందితో 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. సరైన రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. ఎవరూ రికార్డులు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని కడప డి.ఎస్.పీ ఎ.వెంకటేశ్వర్లు సూచించారు.

## వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎల్ బి కళాశాల ఆడిటోరియంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ



**వరంగల్ జిల్లా రన్ న్యూస్** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్లు వై వి గణేష్, సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తో కలిసి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## నిరాశయులకు భోజనం పంపిణి.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** పురాతన కాలంలో డొక్కా సీతమ్మ ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి పేరు గడించినట్లే, నేటి సమాజంలో బైరబోయిన సరోజన అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. ఖిలా వరంగల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆమె, పేదవారికి, అనాధలకు, దారిలో వెళ్లే అవసరమైన వారికి ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా సహాయం చేస్తూ అందరి మనసులను గెలుచుకున్నారు.ఈ రోజు మధ్యాహ్నం వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో అనాథలకు డైలీ కూలీలకు భిక్షాటన చేసే వారికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సరోజన హృదయం దయతో నిండి ఉంటుంది. ఎవరు ఆకలితో ఉన్నారని తెలిసినా, వారు ఆమె ఇంటి వద్దకు వచ్చినా, ఆమె ఎప్పుడూ ఖాళీ చేతులతో పంపించదు. తన సామర్థ్యానికి తగ్గట్టుగా అన్నదానం చేస్తూ, అవసరమైన వారికి ఆహారం అందించడం ఆమె నిత్య కర్తవ్యంగా మార్చుకున్నారు. సమాజంలో స్వార్థం పెరుగుతున్న ఈ రోజుల్లో, సరోజన సేవలు ఒక వెలుగుదీపంలా నిలుస్తున్నాయి. ఆమె చూపుతున్న మానవత్వం, సేవా భావం యువతకు ప్రేరణగా మారుతోంది. డొక్క సీతమ్మ అడుగుజాడల్లో నడుస్తూ, బైరబోయిన సరోజన ఖిలా వరంగల్ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మొత్తంగా చెప్పాలంటే, బైరబోయిన సరోజన నేటి కాలంలోని "మరో డొక్క సీతమ్మ"గా ప్రశంసలు అందుకుంటున్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలి...

**వరంగల్ జిల్లా వర్ధన్నపేట** మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని దళిత బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.



ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ దళితులకు అణగారిన వర్గాలకు వారి హక్కుల కోసం నిరంతరము పార్లమెంటులో మాట్లాడి వారి సంక్షేమాలకు అనేక పథకాలు రచించిన స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు ఆయన జీవితం అందరికీ ఆదర్శం నేటి రాజకీయాల్లో నేటి రాజకీయాల్లో దళితుల అభ్యున్నతికి కారకుడైన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్ కారోబార్ బిర్రు సుధాకర్, పోలసాని సుభాష్ రావు, గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, సేవా రంగాల్లో అంజద్ భాష సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల.... విద్యారంగం మరియు సేవా కార్యక్రమాల్లో అంజద్ భాష అందించిన సేవలు ఎంతో అభినందనీయమని, అవి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఉర్దూ ఉపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవీ విరమణ చేసిన అంజద్ భాష సిద్ధికిని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక కుబ్రా మసీదులో ఏర్పాటు చేసిన ఈ సన్మాన సభకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై, అంజద్ భాషను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు నంద్యాల జిల్లాలోని ఇమాముల సంక్షేమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇమాముల సంఘం సభ్యులకు టిట్కో గృహాలను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. పదవీ విరమణ అనంతరం కూడా అంజద్ భాష తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, అంజుమన్ సంస్థ అధ్యక్షులు ఎన్ఎండి కుదుసు, నంద్యాల ఐ.ఎమ్.ఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, టూ టౌన్ సీఐ అస్రార్ భాష మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్ బార అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్ భాష , నంద్యాల జమాతే ఇస్లాం అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్ ఆన్సర్ జ్యువెలర్స్ అధినేత అన్సర్ మరియు నంద్యాల జిల్లా



ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్ బాషా , హాఫిజ్ అబ్దుల్ సలాం , హాఫిజ్ అబ్దుల్ రెహమాన్ , హాఫిజ్ రజాక్ , హాఫిజ్ అమీర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు. వక్తలు అందరూ అంజద్ భాష విద్య & వైద్య సేవా రంగాలలో చేసిన కృషిని కొనియాడారు.

## కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్ట్




**వరంగల్ జిల్లా రన్ న్యూస్** కరీంనగర్ జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అనుబంధ సంఘాల ఆధ్వర్యం లో కరీంనగర్ పట్టణం లోని పద్మశాలి కల్యాణ మండపం లో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ చైర్మన్లు, కార్పోరేటర్ లు కౌన్సిలర్ లు కరీంనగర్ జిల్లా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి.. ఈ కార్యక్రమం లో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుంటుక రూప సిరిసిల్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, మంథని మున్సిపల్ చైర్మెన్ వోడ్నాల శ్రీనివాస్ ధర్మపురి మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగ లక్ష్మీ రాయికల్ మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ పి ఆర్ టి యు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనే శ్రీనివాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్ ఎస్ఈ కరీంనగర్ ఎన్ పి డి సి ఎల్ రాపేల్లి రవీందర్ అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు గోరంటాల శాంత మెతుకు సత్యం, వాసాల రమేష్ దాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత రేషన్ బియ్యం పంది కొక్కుల పాలు..

రేషన్ డీలర్ యశోదమ్మ ఆవేదన..



రన్ న్యూస్ : వికారాబాద్: దౌల్తాబాద్: మండల కేంద్రంలోని షాప్ నం.(5 ) లో గత కొంతకాలంగా ప్రభుత్వం దొడ్డు బియ్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు పంపిణీ చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రజలకు సన్నబియ్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న,కానీ పాత ఓల్డ్ స్టాక్ దొడ్డు బియ్యం మాత్రం ఎవరు తీసుకోవడం లేదని రేషన్ డీలర్ యశోధమ్మ తెలిపారు. అయితే సుమారు తమ షాప్ వద్ద 75 క్వింటాల్ల రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు కూడా తీసుకోకపోవడంతో అలాగే మూలన ములిగిపోతున్నాయని అట్టి బియ్యాన్ని పంది కొక్కుల పాలు అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి స్టాక్ లో ఉన్న దొడ్డు రేషన్ బియ్యాన్ని ప్రభుత్వమే స్వయంగా తీసుకొని సన్నబియ్యం ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## సీతంపేట నుంచి బయ్యారం క్రాస్ రోడ్ వరకు శాంతి ర్యాలీ




యేసుక్రీస్తు పునరుత్థాన సందేశంతో భక్తుల నినాదాలు

**బయ్యారం, ఏప్రిల్ 5 ( రన్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతంపేట నుంచి బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఆదివారం పినపాక మండలం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకత్వం వహించారు. ఈ ర్యాలీలో పినపాక, సీతంపేట, బయ్యారం, భూపాలపట్నం, సేగెర్సల, చుంచుపల్లి, మద్దెలగూడెం గ్రామాల నుండి పాస్టర్లు, బిలీవర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా "యేసు మరణాన్ని జయించి తిరిగి లేచాడు", "ఖాళీ సమాధి జీవ సాక్ష్యం", "మృత్యుంజయుడు యేసుక్రీస్తు" వంటి నినాదాలతో భక్తులు ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ర్యాలీ సీతంపేట నుంచి ప్రారంభమై బయ్యారం క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. అధ్యక్షులు పాస్టర్ ఎస్ మార్కు తెలిపిన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ఆశ, విజయం, నూతన జీవితం యొక్క ప్రతీకని, యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడం ద్వారా ప్రపంచానికి శాశ్వత జీవితం మార్గాన్ని చూపించారని, ప్రేమ, క్షమ, సేవ అనే విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని, ద్వేషం, హింసలకు దూరంగా ఉండి శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని, సమాజంలో బలహీన వర్గాలకు అండగా నిలవడం ప్రతి విశ్వాసి బాధ్యతని, యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడిస్తే జీవితం ధన్యమవుతుందని ర్యాలీలో పాల్గొన్న వారికి, భక్తులకు సందేశాన్ని అధ్యక్షులు మార్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాస్టర్ ఎస్. మార్కు, ఉపాధ్యక్షులు ఆర్. పేతురు, కమిటీ సభ్యులు ఎస్. విజయ్ కుమార్, పవన్, ప్రసాద్, లూకా, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల పాస్టర్లు, విశ్వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## హిందూ మహా సమ్మేళనం కమిటీ ఏర్పాటు చేసి ఏప్రిల్ 25వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు హనుమాన్ దేవాలయం మైదానం ఓ సిటీలో జరగబోయే హిందూ మహా సమ్మేళనం



**వరంగల్ జిల్లా రన్ న్యూస్** ఓ సిటీలో జరగబోయే హిందూ మహా సమ్మేళనం ప్రముఖ ఆధ్యాత్మిక గురువుల మరియు స్వామీజీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ను వరంగల్ ఓసిటీలోని ఓ సిటీ క్లబ్ హౌస్ లో హిందూ మహాసమ్మేళన సమితి గౌ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది రాఘవగారు మరియు అధ్యక్షులు బొబ్బల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రిషి రవికుమార్ ప్రముఖ న్యాయవాది చామర్తి ప్రభాకర్ ఉపాధ్యక్షులు గంప అశోక్, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ సలహాదారులుగా ఎర్రబెల్లి ప్రదీప్, జోగు చంద్రశేఖర్ కంది రవీందర్ రెడ్డి మరియు కార్యదర్శులు కమిటీ సభ్యులు అందరూ కలిసి వాల్పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.

## చిరు వ్యాపారులకు చల్లని నీడ అందించిన దాతృత్వం

మరిన్ని గొడుగుల పంపిణీకి సిద్ధం

టీం ఛైర్మన్ నీలి ప్రకాష్



**చర్ల, ఏప్రిల్ 5 (రన్ న్యూస్):** చర్ల మండలం ఆదివారం సంతలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులు ఎండ తాపానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, "మీకోసం మేమున్నాం" టీం వినూత్న సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యంగా వృద్ధ మహిళా వ్యాపారులకు నిలువ నీడ కూడా లభించని పరిస్థితిని గుర్తించిన ఈ సంస్థ, వారికి సహాయంగా ఉచితంగా నీడ గొడుగులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో గొడుగు ధర రూ.700 చొప్పున దాతల నుండి విరాళాలు సేకరించి, రెండవ విడతగా తెప్పించిన 12 గొడుగులను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా టీం ఛైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ, గత 8 సంవత్సరాలుగా సంస్థ చర్ల మండల ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నదని తెలిపారు. సుమారు రూ.1 కోటి విరాళాలను సేకరించి, 1,80,000 మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం సంతలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు సహాయంగా ఈ గొడుగులను పంపిణీ చేస్తున్నామని, మిగిలిన వ్యాపారులకు కూడా త్వరలో మరిన్ని గొడుగులు అందజేస్తామని తెలిపారు. ప్రతి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, చింతా రామ్మోహన్ మాష్టారు, బీవీ ప్రసాద్, అభిషిక్తుని ప్రేమ్ కుమార్, చింతలపాటి అశోక్, కొమ్మినేని నాగేశ్వరరావు, దొడ్డి తాతారావు, కుప్పాల సౌజన్య, రేగల్ల సుధాకర్, బేతా సతీష్, కుంట సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనంతో పాటు ఆలయ నిర్వహణకు నిధులు కూడా ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతోనే కురబల అభివృద్ధి తమ పార్టీపరంగా కురబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్నూలులో ఆదివారం జరిగిన కురబల ఆత్మీయ సమావేశంలో ఎంపీ బత్తిపాటి నాగరాజుతో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు. ఐక్యతతోనే కురబల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యతో నే పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని, కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్యలు అభ్యసించేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తూ, అధికార పార్టీగా కురబల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడమే కాకుండా, శాశ్వత జీవో కూడా ఇచ్చామన్నారు. త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే విషయమై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. గౌరవ వేతనంతో పాటు ఆలయ నిర్వహణకు నిధులు కూడా ఇవ్వనున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కురబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్య లు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురబలు జిల్లాలు, మండలాల వారీగా తక్షణమే కుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి కమిటీ నియామకానికి ఆసక్తి కలిగిన వారు తమ పేర్లు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా కురబ రాష్ట్ర సంక్షేమ సంఘ అధ్యక్షునిగా ఎస్.కే. మల్లికార్జున, గౌరవ అధ్యక్షుడిగా తట్టే అర్జునరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రెడ్డి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కర్నూలు శ్రీనివాసరావు, మదనపల్లి లక్ష్మన్న, గుంటూరు సత్యనారాయణ రాజు, నంద్యాల శ్రీరాములు, జనరల్ సెక్రటరీగా ఏలూరి సూర్యనారాయణ, కోశాధికారిగా సంతల శ్రీరాములును అందరి సూచన మేరకు ఎంపిక చేశారు. కార్యదర్శులుగా మహేంద్ర (కర్నూలు), చెన్నప్ప (కొత్తచెరువు), దోనస్వామి (అనంతపురం), వెంకటేశ్వరరావు (మచిలీపట్నం), రఘు (రాయచోటి), కాంతారావు (పీలేరు), ప్రచార కార్యదర్శులుగా ఆదోని సంతోష్, పెనుకొండ రామాంజినేయులు, తిరుపతి శ్రీనివాసులు, బాపట్ల పరమేశ్వరరావు, బక్క రామకృష్ణను ఎంపిక చేశారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్.జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య ఘన నివాళి



**రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, సమాజ హితం కోసం మహనీయుడు చేసిన సేవలు మహోన్నతమైనవని ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య కొనియాడారు. జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు దేశానికి చేసిన సేవలను ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య స్మరించుకున్నారు. 1908 సం.లో బీహార్ రాష్ట్రంలోని చంద్వా లో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ పరిస్థితులను అధిగమిస్తూ విద్యలో ప్రతిభను ప్రదర్శించి బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం లో ఉన్నత విద్య ను అభ్యసించారన్నారు. 1o అయన జీవితంలోని అనుభవాలు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడేలా ప్రేరేపించాయని ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య తెలిపారు. 1942 సం.లో మహాత్మా గాంధీ గారు నడిపిన "క్విట్ ఇండియా" ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. కులవివక్షను నిర్మూలించేందుకు నిరంతరం పోరాడారని వివరించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ గారు అని అన్నారు. 'హరిత విప్లవం' ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పీ బి.రమణయ్య గుర్తుచేశారు. బాబు జగ్జీవన్ రామ్ జీవిత ప్రస్థానం న్యాయం, సాధికారత, ఐక్యత లక్ష్యాల కోసం పనిచేయడానికి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి పీ.నాగేశ్వర రావు , ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.